క్లుప్తంగా

38 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు 37 మందికి జరిమానా, మరో వ్యక్తికి జరిమానాతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అది, సోమవారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 38 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పట్టుబడిన వాహనదారులను మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 33 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా ముగ్గురికి రూ.5 వేల చొప్పున జరిమానా విధించగా ఒకరి రూ.3 వేలు, మరొకరికి రూ.4వేలు జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసేందుకు బీజేపీ నేత ఆనంద్‌కృష్ణారెడ్డి ముందుకు వచ్చారు. తన సొంత నిధులు రూ.20వేలు ఖర్చు చేసి నాలుగు సీసీ కెమెరాల ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంగళవారం కాలనీవాసులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని ఆనంద్‌కృష్ణారెడ్డి తెలిపారు.

యువతకు అవగాహన

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలో ఓంశాంతి ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వరీబాయి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం చెడు వ్యసనాల పట్ల యువత ఎలా దూరంగా ఉండాలి, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, మద్యం, సిగరెట్ తాగడం వంటి చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.

నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో పాండు, డీఎస్పీ బాలాజీ

జోగిపేట(అందోల్): నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు, నోడల్ అధికారి, డీఎస్పీ బాలాజీ అన్నారు. నామినేషన్ ప్రక్రియకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంటోనీ, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐ అరుణ్‌కుమార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ల కోసం రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న పెన్షన్‌దారులు

జోగిపేట(అందోల్): నెల రోజులు దాటుతున్నా పెన్షన్ డబ్బులు జమకాలేదని నిరసిస్తూ మంగళవారం పెన్షన్‌దారులు జోగుపేటలోని హనుమాన్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. అక్టోబర్ నెలకు సంబంధించిన డబ్బులు ఇప్పటివరకు తమ అకౌంట్లో జమ కాలేదని పెన్షన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. అటువైపుగా వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ వారి వద్దకు వెళ్లి విషయం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోతే తాము ఎలా బతికేదని ఆయనను నిలదీశారు. తాను బ్యాంకు వాళ్లతో మాట్లాడి ఇప్పిస్తానని హామీనిచ్చారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ నారాయణ, ఏపీఎం టిక్యానాయక్

నారాయణఖేడ్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ నారాయణఖేడ్ ఏపీఎం టిక్యానాయక్ కోరారు. మండలంలోని హన్మంత్‌రావుపేట్‌లో మంగళవారం గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడి బాధాకరం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడి బాధాకరమని కార్పొరేటర్ పుష్పనగేష్ అన్నారు. ఎంపీ సతీమణి మంజులతను మంగళవారం కలిసి ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఎంపీపై జరిగిన దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల ప్రచారం ముమ్మరం

- అభివృద్ధిని చూసే ఓటేయాలని విన్నపం
- బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం



సదాశివపేట: ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు, నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్ అన్నారు. సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు మద్దతుగా సదాశివపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇలియాస్‌షరీఫ్, శివలక్ష్మి, వడ్ల మహేశ్వరీ, ఆకుల శివకుమార్, చౌదరి ప్రకాష్, గుండు రవి, ఇంద్రమోహన్‌గౌడ్, నాయకులు చింత ఆదర్శ్, చంద్రశేఖర్, ఇనాయత్అలీ, ఖాధీర్, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో..

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని మాదారం, కొడకంచి, లక్ష్మీపతిగూడెం, నల్తూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ, కుమారుడు విక్రంరెడ్డి, నాయకులు వెంకటేశంగౌడ్, సురేందర్‌గౌడ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పటాన్‌చెరు: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదులు నాగులపల్లి, వెలిమల గ్రామాలకు చెందిన 50మంది ఆటోడ్రైవర్లు, యూనియన్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, నాయకులు శంకర్, మంగలి వినోద్, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకుమార్, ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు జైపాల్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో...

పటాన్‌చెరు టౌన్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని నర్రబస్తి, నాయికోటి బస్తి, భగత్‌గల్లి కాలనీలలో ఎమ్మెల్యే సతీమణి యాదమ్మతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

రాయికోడ్(అందోల్): సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్‌కు మద్దతుగా మండలంలోని కుసునూర్, మహబత్‌పూర్, పాంపాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్, బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ అంజి, ఎంపీటీసీ శివకుమార్‌పాటిల్, నాయకులు సంగమేశ్వర్ పాటిల్, ప్రశాంత్ పాటిల్, బస్వరాజ్ పాల్గొన్నారు.



జిన్నారం: మాదారంలో..



పటాన్ చెరు టౌన్‌లో..



రాయికోడ్ కుసునూర్‌లో...

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- ఉద్దేశపూర్వకంగానే దాడులకు యత్నం
- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లలో తెలంగాణ అంచెలంచెలుగా అన్ని రంగాల్లో విజయాలను నమోదు చేస్తూ తలసరి ఆదాయంతో దూసుకెళ్తుందన్నారు. పచ్చటి తెలంగాణను చూస్తూ ఓర్వలేక కంటగింపుతో కాంగ్రెస్ బీఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, రైబస అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, జుజాల్‌పూర్ సర్పంచ్ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

‘గాలి’ అనుచరుల దారెటు?



సమావేశం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అసమ్మతి నాయకులు

హత్నూర(సంగారెడ్డి): మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్ అనుచరులు దారి ఎటువైపు అనే నిర్ణయంపై సాధుల్‌నగర్‌లో మంగళవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆవుల రాజురెడ్డికి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో గాలి అనుచరులు కాంగ్రెస్‌లో ఉండాలా లేకుంటే ఇతర పార్టీలకు వెళ్లాలన్న విషయంపై చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానంగా బీసీ నాయకులకు అన్యాయం జరిగిందన్న విషయంపై అనుచరులు తీవ్ర ఒత్తిడికి లోనైనట్లు, బీసీ నాయకుడికే మద్దతు ఇవ్వాలని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేశారని తెలుస్తోంది. గాలి అనిల్‌కుమార్ దారి ఎటు అనే విషయం రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, గాలి అనిల్‌కుమార్ అనుచరులు పాల్గొన్నారు.

ఘనంగా వల్లభాయ్‌పటేల్ జయంతి



2కే రన్ నిర్వహిస్తున్న విద్యార్థులు



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

హత్నూర (సంగారెడ్డి): సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తుర్కల ఖానాపూర్ గ్రామ శివారులోని రత్నపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం 2కె రన్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు రఘు, భిక్షపతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

జహీరాబాద్ టౌన్: సర్దార్ వల్లబాయ్‌పటేల్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నందుగౌడ్ శ్రీనివాస్రెడ్డి, విజయలక్ష్మి, అధ్యాపకులు నరసింహులు, లావణ్య, నవీన, నికిత, దీపిక, దత్తు, అమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వల్లభాయ్‌పటేల్ జయంతి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీహరిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అల్లంరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్డర్, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): 16 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లోని లేబర్ క్యాంపులో మద్యం అమ్ముతున్న రఘురాం అనే వ్యక్తి మద్యం అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులకు ఘటనాస్థలానికి చేరుకొని అతని వద్ద నుంచి 16 లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తొమ్మిదిన్నర లీటర్ల మద్యం పట్టివేత

పటాన్‌చెరు టౌన్: అక్రమంగా విక్రయించేందుకు తీసుకువచ్చిన తొమ్మిదినర లీటర్ల మద్యం బాటిళ్లను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అమీన్‌పూర్ ఎస్ఐ రమణ తెలిపిన వివరాల ప్రకారం... అమీన్‌పూర్ పరిధిలోని బంధం కొమ్ముకు చెందిన మల్లేష్ బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో దాడులు నిర్వహించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జహీరాబాద్ టౌన్‌లో...

జహీరాబాద్ టౌన్: పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో బెల్ట్‌షాపులపై మంగళవారం ఎక్సైజ్ పోలీసులు దాడి చేశారు. మద్యం బాటిళ్లు, బైక్‌ను స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశారు. దుబ్బాక సీఐ శంకర్, సిబ్బంది అంజిరెడ్డి, రమేష్, శాంత ఆధ్వర్యంలో ఓ ఇంటిలో అక్రమంగా నిలువ ఉంచి విక్రయిస్తున్న 32 మద్యం బాటిళ్లు, మోటారు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు

పటాన్‌చెరు టౌన్: అమీన్‌పూర్ పరిధిలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైస్ పార్క్ సమీపంలో కిరాణా షాపులో శ్రీధర్ మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నందినికి నగదు బహుమానం

మునిపల్లి(అందోల్): ఆసియా క్రీడల్లో కాంస్య పథకం సాధించిన అగసరి నందినికి ప్రభుత్వం తరపున సొసైటీ నుంచి రూ.5 లక్షల చెక్కును బహుమతిగా అందజేసినట్లు బుదేరా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరిఫా తెహసీన్ ఆరా తెలిపారు. మల్కాజిగిరి జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ సెక్రటరీ డాక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. నందిని బుదేరా గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ హనుమంత్‌నాయక్, జాయింట్ సెక్రటరీ శారద, డిప్యూటీ సెక్రటరీ వెంకటలక్ష్మి, గురుకుల డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్



బ్యాగును అందజేస్తున్న పోలీసులు

పటాన్‌చెరు టౌన్: ప్రయాణికురాలు ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పి ఓ ఆటోడ్రైవర్ నిజాయితీ చాటుకున్నాడు. సీఐ లాలూనాయక్, క్రైమ్ సీఐ శ్రీనివాసులరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ రోడ్ నెంబర్1కు చెందిన మహేష్(25) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం లింగంపల్లి గుల్మార్ పార్క్ నుంచి లింగంపల్లి మార్కెట్ వరకు గుల్బర్ పార్క్‌కు చెందిన లలిత అనే మహిళ ఆటోలో ప్రయాణించింది. ఈ క్రమంలో బ్యాగ్ మర్చిపోయి దిగి వెళ్లిపోయింది. ఆ తరువాత పటాన్‌చెరుకు చేరుకున్న ఆటో డ్రైవర్ మహేష్‌కు ఆటోలో బ్యాగ్ కనిపించింది. బ్యాగు తీసి పరిశీలించగా అందులో రెండు తులాల బంగారం, బ్యాంకు పాస్‌పుస్తకం, పోస్ట్ ఆఫీస్ బుక్, పాన్ కార్డు, ఏటీఎం కార్డు, డాక్యుమెంట్‌లు ఉన్నాయి. దీంతో అతను నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసులకు బ్యాగ్‌ను అప్పగించాడు. ఆటోడ్రైవర్ మహేశ్‌ను అభినందించి సదరు మహిళకు బ్యాగును అందజేశారు.

బాధితులకు పరామర్శ

జోగిపేట (అందోల్): టేక్మాల్ మండలంలోని కాదులూరు గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితులను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పరామర్శించారు. కాదులూరు శివారులోని ఆటో, కారు ఢీకొన్నాయి. దీంతో ఒకరు మృతి చెందగా 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. విషయంలో తెలుసుకున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జోగిపేట ఏరియా హస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసెన్ ఉన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

జిల్లావ్యాప్తంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రధానిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.



పటాన్‌చెరు టౌన్: ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి



జోగిపేట (అందోల్): నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నారాయణఖేడ్: కాంగ్రెస్ నేతల నివాళి

సంక్షిప్త వార్తలు

◆ **పొరపాట్లు ఉండొద్దు**

జోగిపేట (అందోల్): ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా జరిగేలా చూడాలని అందోల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో పాండు అన్నారు. మంగళవారం నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. తహసీల్దార్ ఆంటోనీ, డిప్యూటీ తహసీల్దార్ మధుకర్‌రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

◆ **బీజేపీ ప్రచారం షురూ**

జిన్నారం(పటాన్‌చెరు): నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా జిన్నారంలో బీజేపీ నాయకులు మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార వాహనాలను ఆ పార్టీ నాయకులు రాజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. నందీశ్వర్‌గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకునేవిధంగా కృషి చేస్తామని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

◆ **ఆరు గ్యారంటీలపై ప్రచారం**

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలపై ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీటీసీ మనోహర్ యాదవ్ ఆయా గ్రామాల్లో మండలంలోని పెద్దలోడి, చీలపల్లి, కళ్లపల్లి బెల్లూర్ గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సింహాకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్, తాటిపల్లి సురేష్, అంతారం నర్సింహాగౌడ్, నాగేశ్, రహీం పాల్గొన్నారు.

◆ **ఫించను పత్రాలు అందజేత**

పటాన్‌చెరు టౌన్: ఉద్యోగుల పదవీ విరణమ పొందిన నెలాఖరున పింఛను పత్రాలు మంజూరు చేస్తూ ప్రయాస్ పథకంతో మన్ననలు అందుకుంటుందని పీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్‌లు శ్రీదేవి, పీవీరావు అన్నారు. అక్టోబర్ నెలలో 18 మందికి పింఛను మంజూరు చేయగా పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం 15 మందికి ఫించన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి బబుల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్‌లో చేరిక**

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలం మంద గుబ్బడి తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవింద్ రాథోడ్, కిషన్ రాథోడ్, విఠల్ రాథోడ్, అర్జున్ రాథోడ్, మారుతి, తుకారాం, శంకర్‌పవార్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి, కిషన్ పవార్, నామ రవికిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ మండలంలో

సంగారెడ్డి: చౌటకూర్ మండలంలోని వెంకటకిష్టాపూర్, లింగంపల్లి, చక్రియల్, గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎన్నికల ఇన్‌చార్జి ఫారుక్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ ఎంపీపీ గాజుల వీరేందర్, నాయకులు శ్రీహరి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

మునిపల్లిలో...

మునిపల్లి(అందోల్): మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఇన్‌చార్జి ఫరూక్ హుస్సేన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, సర్పంచ్ శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

◆ **అమరుల స్తూపానికి మట్టి సమర్పన**

హత్నూర(సంగారెడ్డి): మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సేకరించిన మట్టిని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అమృత కలశంలో వేసినట్లు చింతలచెరువు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజేందర్‌కుమార్ మంగళవారం తెలిపారు. డివిజన్ నుంచి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు రవీందర్, కళింగ రెడ్డి పాల్గొన్నట్లు రాజేందర్‌కుమార్ తెలిపారు.

◆ **'కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి గెలవడు'**

కొండాపూర్ (సంగారెడ్డి): కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకగాంధీలు సంగారెడ్డికి వచ్చి ప్రచారం చేసినా ఆ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి గెలిచే ప్రసక్తేలేదని బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అసెంబ్లీలో ఉన్నా, హాస్పిటల్లో ఉన్నా కార్యకర్తలు, ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తానని చెప్పారు. టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నాయకులు రాజేందర్ పాల్గొన్నారు.

◆ **కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

నారాయణఖేడ్: కేంద్రంలో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లాలని కర్ణాటకలోని ఔరాద్ బీజేపీ ఎమ్మెల్యే, ఆ రాష్ట్ర మాజీ మంత్రి ప్రభు చౌహాన్ అన్నారు. ఖేడ్‌లో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. ఖేడ్ సిట్టింగ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రజల ఆదరణ పొందడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, కో కన్వీనర్ సురేష్, మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

‘చింతా’కు చిన్నారి సాయం



తాను దాచుకున్న డబ్బులను చింతా ప్రభాకర్‌కు అందజేస్తున్న చిన్నారి రాశి

సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని 1వ వార్డుకు చెందిన కసిని విక్రాంత్ కుమార్తె రాశి తను గల్లగుర్గిలో దాచుకున్న డబ్బులను మంగళవారం తన పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అందజేసి ఆశీర్వాదం తీసుకుంది. చిన్నారి రాశి మాట్లాడుతూ తాను దాచుకున్న డబ్బులను చింతా ప్రభాకర్ నామినేషన్ ఖర్చుల నిమిత్తం అందజేసినట్లు తెలిపింది. ఇంతచిన్న వయసులో సహాయం అందించడం గ్రేట్ అంటూ చిన్నారిని మెచ్చుకున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, కంది జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.